# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12మంగళవారం03 డిసెంబర్2024

Digital Edition






# తొలిరోజే చెదిరిన కల..

ప్రజా గొంతుక డెస్క్ దేశంలోనే అత్యుత్తమ సర్వీసులో భాగం కావాలన్న కల తొలిరోజే చెదిరిపోయింది. పోస్టింగ్ తీసుకున్న రోజే ఓ యువ ఐపీఎస్ అధికారి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు.శిక్షణ పూర్తి చేసుకుని పోస్టింగ్ కోసం బయలుదేరిన ఆయనను మృత్యువు కబళించింది. కర్ణాటక రాష్ట్రం హసన్ జిల్లాలో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది.చిన్న వయసులోనే ఐపీఎస్ సాధించిన హర్ష్ వర్ధన్(26) కర్ణాటక కేడర్ కు చెందిన 2023 బ్యాచ్ అధికారి. మధ్యప్రదేశ్ కు చెందిన ఆయన దేశానికి సేవ చేయాలన్న ఆశలను గుండెలనిండా నింపుకుని తొలిరోజు పోస్టింగ్ కోసం బయలుదేరారు. ఆయన ప్రయాణిస్తున్న పోలీస్ వాహనం మార్గమధ్యంలో టైరు పేలుడుకు గురికావడంతో ఘోర ప్రమాదం జరిగింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం ఓ ఇంటివైపు దూసుకెళ్లి పక్కనే ఉన్న చెట్టును ఢీకొంది. ఈ దుర్ఘటనలో హర్ష్ వర్ధన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో ఆయన మృతి చెందారు. డ్రైవర్ చిన్నపాటి గాయాలతో బయటపడ్డాడు. ప్రమాద తీవ్రతకు వాహనం నుజ్జునుజ్జైంది.

# నన్ను అరెస్ట్ చేస్తే జైలుకెళ్తా..

### నాలుగు సినిమా కథలు రాసుకుంటా:




ప్రజా గొంతుక డెస్క్ ఒకవేళ తనని అరెస్టు చేస్తే జైలుకు వెళ్తానని, అక్కడ ఖైదీలతో స్నేహం చేసి నాలుగు సినిమా కథలు రాసుకుంటానని వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ అన్నారు.సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో తనపై నమోదైన కేసులు, ఈ విషయంలో మీడియా అత్యుత్సాహం ప్రదర్శించడంపై అసహనం వ్యక్తం చేశారు."సోషల్‌మీడియాను రెగ్యులరైజ్ చేయడం కష్టం. చట్టంలో నాకున్న అవకాశాలను బట్టి పోలీసులకు సమాధానమిచ్చా. నేను హైదరాబాద్‌లో ఉన్నాను. లైవ్‌లో ఇంటర్వ్యూలు ఇస్తున్నా. పోలీసులు ఇంకా నన్ను పట్టుకోలేదని చాలా మంది అంటున్నారు. నన్ను అరెస్టు చేస్తే జైలుకెళ్తా.. నాలుగు సినిమా కథలు రాసుకుంటా. గత కొన్నేళ్లుగా నా ఎక్స్ అకౌంట్‌లో వేల పోస్టులు పెట్టాను. వాటిలో కొన్నింటి వల్ల నలుగురి మనోభావాలు దెబ్బతిన్నాయని ఏడాది తర్వాత స్పందించారు. సంవత్సరం తర్వాత నాలుగైదుగురు ఒకేసారి మేల్కొనడం ఏంటీ? వివిధ జిల్లాల్లో నాపై కేసులు పెట్టారు. నాకున్న పనులు, కమిట్‌మెంట్స్ వల్ల నేను హాజరుకాలేనని కోర్టుకు విజ్ఞప్తి చేసుకున్నాను. నన్ను అరెస్టు చేస్తారని పోలీసులతో కలిసి కొన్ని మీడియా సంస్థలు నా డెన్‌కు (వర్మ ఇల్లు) వచ్చాయి. నేను అక్కడ లేకపోవడంతో పరారీలో ఉన్నాడని, మంచం కింద దాక్కున్నాడని కొన్ని మీడియా సంస్థలు కథనాలు అల్లాయి",కోసం కేరళ, కోయంబత్తూరులో పోలీసులు జల్లెడ పడుతున్నారని రాశారు. నా అరెస్టు గురించి ఏ పోలీసు అధికారి అధికారికంగా చెప్పలేదు కదా! లేని న్యూస్‌ను కొందరు కావాలని సృష్టిస్తున్నారు, నా విషయంలోనూ అదే జరిగింది. సోషల్ మీడియాలో అతి చేయొద్దని అంటున్నారు. అది మీరెలా చెబుతారు. ఒక కార్టూన్ పోస్టును అనే రకాల కోణల్లో ఆపాదించుకోవచ్చు. నన్ను కోట్ చేస్తూ ప్రధాన మీడియా సంస్థలు పోస్టులు కూడా పెడుతున్నాయి. నేను హైదరాబాద్‌లోనే ఉన్నానని చెబుతున్నా, 'పరారీలో ఉన్నాడు' అంటారు. పోలీసులు ఇంకా వర్మను ఎందుకు పట్టుకోవడం లేదు? ప్రభుత్వం మారినా పోలీసులు వైసీపీకి మద్దతుగా పనిచేస్తున్నారని ప్రచారం చేశారు. ప్రకాశ్‌రాజ్ , నాగార్జున నన్ను దాచిపెట్టారని మీడియా ప్రచారం చేసింది. పోలీసుల కంటే మీడియానే డిటెక్టివ్‌గా మారింది. కార్టూన్ అనేది వ్యంగ్యంగా చెప్పే ఒక అంశం. నా గురించి ఎన్నో రకాలుగా అసభ్య పదజాలంతో తిడుతూ మీమ్స్ పెడతారు. అమెరికా లాంటి దేశం కూడా మీమ్స్ ను నియంత్రించలేకపోయింది. సోషల్‌మీడియా వచ్చిన తర్వాత అది ఇంకా జటిలమైంది. ప్రతి మనిషికి వేర్వేరు ఆలోచనలు ఉంటాయి. అవి అందరికీ వర్తిస్తాయి" అని వర్మ అన్నారు.

# కేసీఆర్ ఇలాకాలో సీఎం రేవంత్ రెడ్డి.







## ఫస్ట్‌టైంగజ్వేల్‌నియోజకవర్గాని సీఎం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీ డిసెంబర్ 2న ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్ లోని ఫుడ్ పార్క్లో కూల్ డ్రింక్స్ తయారీ పరిశ్రమ స్థాపించారు.తిమ్మాపూర్ గజ్వేల్ అసెంబ్లీ నియోజవర్గం కిందకి వస్తుంది. హిందుస్థాన్ బెవరేజస్ సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి దాన్ని ప్రారంభించి.. కూల్ డ్రింక్ తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ మంత్రులు ఉన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోకవర్గం నుంచే ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. కోకాకోలా ప్రాడెక్ట్ మ్యానిఫ్యాక్చర్ చేసే ఈ పరిశ్రమ వల్ల 400 మంది ఈ ప్లాంట్ ఉపాది లభించనుంది.సీఎం పర్యటనలో భాగంగా గజ్వేల్ స్థానిక కాంగ్రెస్ పార్టీ లీడర్ నర్సిరెడ్డిని ఫ్యాక్టరీలోకి పోలీసులు అనుమతించలేదు. దీంతో నర్సిరెడ్డి వెంట వచ్చిన కార్యకర్తలు ఆందోళన దిగి.. ఫ్యాక్టరీ గేటు ధ్వంసం చేశారు. కొద్దిసేపటి తర్వాత గొడవ సర్దుమనిగింది.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్




ప్రజా గొంతుక డెస్క్.తెలంగాణలో నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. తొలి ఏడాదిలోనే యాభై వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.ప్రజాపాలన ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని నియామకాలు ఈ ఏడాదిలో చేపట్టామని తెలిపారు. గత పదేళ్లలో ఒక్క కుటుంబమే నాలుగు ఉద్యోగాలను సంపాదించుకుందని, నిరుద్యోగులను పక్కనపెట్టిందని రేవంత్ అన్నారు. అలాంటిది గత ఎన్నికల్లో ప్రజలు ఆ నలుగురి ఉద్యోగాలను ఊడగొట్టారన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన తాను నిరుద్యోగ సమస్యలను తెలుసు కాబట్టి వరసగా నోటిఫికేషన్లను విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈరోజు తాను కానీ, తన మంత్రివర్గ సభ్యులు కానీ ఎవరూ తమ కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇప్పించుకోలేదన్నారుఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను పూర్తిగా ప్రక్షాళన చేసిందన్నారు. యూనివర్సిటీలకు వైస్ ఛాన్సిలర్లు లేరని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే పది యూనివర్సిటీలకు వైస్ ఛాన్సిలర్లను నియమించామన్నారు. విద్య, వైద్య శాఖను అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షల రూపాయల వరకూ విస్తరించామని తెలిపారు. 835 కోట్ల రూపాయలు తొలి ఏడాది సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆరోగ్యానికి ఖర్చు చేశామని తెలిపారు. యాభై లక్షల కుటుంబాలకు రెండు వందల యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తును అందుకుంటున్నాయని తెలిపారు. యాభై లక్షల కుటుంబాలు ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ పొందుతున్నారని చెప్పారు.



# షర్మిలకు బొత్స కౌంటర్

ప్రజా గొంతుక డెస్క్ పీసీసీ చీఫ్ షర్మిల ఒక రాజకీయ పార్టీ నాయకురాలిగా మాట్లాడాలని, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడకూడదని వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు.ఆమెను మీరు గుర్తిస్తున్నారేమో కానీ, తాము మాత్రం గుర్తించడం లేదని చెప్పారు. పీసీసీ చీఫ్ గా పలు అంశాలపై మాట్లాడాలని, గతంలో తాను కూడా పీసీసీ అధ్యక్షుడిగా పని చేశానన్నారు బొత్స.కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం స్మగ్లింగ్ అవుతోందని పవన్ కళ్యాణ్ అంటున్నారని, స్మగ్లింగ్ చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని బొత్స ప్రశ్నించారు. మంత్రి ప్రమేయం లేకుండానే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. పవన్ చిత్తశుద్ధిని తాను శంకించడం లేదని, 2004లో మంత్రి అయినప్పుడు తనకు ఎన్నో అధికారాలు ఉంటాయని భ్రమ పడ్డానని, ఆ తర్వాత రియాలిటీ ఏమిటో తెలిసిందన్నారు.ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని, యూనిట్ కు రూ. 1.20 పెంచారని బొత్స విమర్శించారు. విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని పెంచుతున్నారంటూ వైసీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని కూటమి ప్రభుత్వం గత 6 నెలల్లో చేసిన రూ. 70 వేల కోట్ల అప్పులు ఎక్కడికి పోయాయని విమర్శించారు.



# వివేక్‌రాజీనామా చేయాలి

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ఎస్సీ వర్గీకరణకు అడ్డుకునే శక్తి ఉంటే.. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలో చేరాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.నిన్న సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాలల సింహగర్జన కార్యక్రమంపై మందకృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడేది మాలల్లో ఉండే కొందరు స్వార్ధపరులు అని విమర్శించారు. ఆ స్వార్థపరులే మనువాదులు అని కృష్ణ మాదిగ మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత కాలం దళితుల విముక్తి కోసం పాటుపడ్డారని వివరించారు. అయితే ఆయన లేని సమయంలో ఆయన స్ఫూర్తిని కొనసాగించాల్సిన దళిత వర్గాలు.. ఆ దళిత వర్గాల్లో ఎదిగిన మాల వర్గం ఆయన స్ఫూర్తికి భిన్నంగా.. సామాజిక న్యాయాన్ని వ్యతిరేకిస్తూ ఇవాళ ముందుకు నడుస్తున్నారని ఆయన అన్నారు.

# రోహిణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



హనుమకొండలోని రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద సోమవారం ఉదయం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.వరంగల్ జిల్లా రామన్న కుంట తండాకు చెందిన నిఖిల్ వయసు (7)కు నిన్న యాక్సిడెంట్ కాగా కుటుంబ సభ్యులు రోహిణి హాస్పిటల్కి తీసుకొచ్చారు.అయితే చికిత్స చేస్తున్నామని నమ్మించి బాలుడిని చంపేశారని బంధువులు ఆరోపిస్తూ హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

# హంటర్ రోడ్డు లోని స్కూల్ లో దారుణం

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



మాల ధారణలో ఉన్న 7వ తరగతి చదువుతున్న అయ్యప్ప స్వామి భక్తునీ మాలదరణపై స్కూల్ యూనిఫామ్ వేయించిన పాఠశాల యాజమాన్యం.మాలలో ఉన్న కన్నె స్వామిని అవమానించారు అంటూ స్కూల్ వద్ద పెద్ద ఎత్తున స్వాముల నిరసన తెలిపారు.

# వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యం:మంత్రి కొండా సురేఖ



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

ఈరోజు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో అటవీ,పర్యావరణ,దేవదాయ ధర్మదాయ మంత్రి కొండా సురేఖ నివాసంలో41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు కలకోట్ల యాకూబ్,రేణుకుంట్ల నరేష్ లు కలిసి 41వ డివిజన్ అభివృద్ధి గురించి వివరించడం మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో ముందుండేటట్టు చూస్తానని అని అన్నారు.

# ప్రభుత్వ గుర్తింపు పొందడం పౌరుల హక్కు.తడికల శివకుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చిరు వ్యాపారులు అందరిని సమానంగా గుర్తించాల్సిందే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా దుమ్ముగూడెం మండలం ఎంపిడిఓ కార్యాలయం ముందు పర్ణశాల చిరు వ్యాపారస్తులు బహుజన్ సమాజ్ బీఎస్పీ పార్టీ భద్రాచలం అసెంబ్లీ అధ్యక్షుడు కొండా చరణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చిరు వ్యాపారస్తులను అందరిని సమానంగా చూడాలని ఆందోళన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ను అనుసరించి అందరు సమానులే, అందరికి సమాన హక్కులు కల్పించాల్సిందే, స్ట్రీట్ వెండర్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ లైవ్ లిహుడ్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ 2014)ప్రకారం పర్ణశాల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి ఆనుకుని గత ముప్పై సంవత్సరాలుగా చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారినందరిని ప్రభుత్వం తక్షణమే గుర్తించి భవిష్యత్ లో నిర్మించ బోయే షాపుల కు అర్హులుగా నమోదు చేయాల్సిందే అని అన్నారు భవిష్యత్తులో నిర్మించబోయే కాంప్లెక్స్ లకు సంబంధించి కొంతమంది షాపు యజమానుల పేరు మాత్రమే రాసుకున్నారని మిగిలిన వారి రాయలేదని అన్నారు దీని కారణంగా నిరుపేదలైన చిరు వ్యాపారస్తులు భవిష్యత్తులో నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు శ్రీరామచంద్రుని ఆలయాన్ని ఆధారం చేసుకుని జీవిస్తున్న చిరు వ్యాపారస్తుల పొట్ట అధికారులు కొట్టొద్దని అన్నారు తక్షణమే పునర్ పరిశీలించి అర్హత వున్నవారందరి పేర్లు అధికారులు నమోదు చేసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయం అధికారి స్పందించి అర్హత కలిగిన వాళ్ళని నమోదు చేస్తాము.అని హామీ ఇచ్చారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



జిల్లా నాయకులు,మండల కమిటీల ఇంచార్జి నాగని వెంకట్ రాములు,మండల అధ్యక్షులు ఎర్రం రాములుకుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల అనుసారంగా జిల్లా నాయకులు,మండల కమిటీల ఇన్చార్జి నాగని వెంకట్ రాములు,మండల అధ్యక్షులు ఎర్రం రాములు,అధికార ప్రతిధి నల్లమల మొగులయ్య,ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్,కార్యదర్శి భీం భాస్కర్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మాదిగ జాతి ఐక్యత కొరకు ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా కృషి చేయాలని అన్నారు.అందులో భాగంగా ఆదివారం రాత్రి శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం దగ్గర కులకచర్ల గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామ అధ్యక్షులుగా మేకుల యాదయ్య,అధికార ప్రతినిధి నాగని మహేష్,1)ఉపాధ్యక్షులు ఇదిగల్ల బాబు 2)పోతగళ్ల వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్,కార్యదర్శి శివని బాలు,కోశాధికారి పోతగళ్ల బాలకృష్ణ,ఏకగ్రీవంగా నియమితులయ్యారు.ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి సభ్యులు:దొమ్మ రమేష్,శివని వినోద్,కె.వెంకటేష్,నాగని మురళి,నాగని మహేష్,కొమ్ము నవీన్,తుప్పలి మనోజ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోని నియమ పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు పెద్దలు తుప్పలి వెంకటేశం,బైండ్ల బాలకృష్ణ రావు,నాగని ఎల్లయ్య,కామునిపల్లి వెంకటయ్య,దళిత సంఘాల ఉపాధ్యక్షులు ఆర్టీసీ చెంద్రయ్య,దండు వెంకటయ్య,శివని బాబు,బైండ్ల రాంచెందర్,జెట్టిగల్ల వెంకటయ్య,నాగని బిచ్చయ్య,శివని వెంకటయ్య,కర్రె విష్ణు,ఘంటసాల పెంటయ్య,దొమ్మ బాలయ్య,జెట్టిగల్ల బాలకృష్ణ,కర్రె జాని,కొనిగల్ల రవి,నాగని వెంకటయ్య,దొమ్మ గణేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

## ప్రభుత్వం పైన, నిరసనగా బైక్ ర్యాలీ



తెలంగాణ బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :హైదరాబాద్ :డిసెంబర్:02

భారతీయ జనతా పార్టీ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు 01-12-2024రోజున జూబ్లీహిల్స్ నియోజకవర్గం, లంకల దీపక్ రెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల హామీలను విఫలమైంది, ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పైన, నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావు, పాల్గొన్నారు,మరియు ఎస్టీ మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్, జూబ్లీహిల్స్ కన్వీనర్ గంగరాజు,రాష్ట్ర పదాధికారులు,జిల్లా పదాధికారులు మండల పదాధికారులు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగులకు 6000 పెన్షన్ వెంటనే పెంచాలి.

న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి.ఫరూఖ్ నగర్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష మద్దతు ప్రకటించిన సిఐటియు రాజు, జై స్వరాజ్ పార్టీ ఆంజనేయులు, టిడిపి మఠం శశిధర్, ప్రజా గొంతుక :డిసంబర్ 02, షాద్ నగర్:-

రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని వికలాంగుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి నేతలు పటం శశిధర్ ,సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజు, శీను , జై స్వరాజ్ పార్టీ మార్ల ఆంజనేయులు మద్దతు ప్రకటించారు.అనంతరం ఆర్డీవో సరితకు వినత వినతిపత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమపై మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని , ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6000 పెన్షన్ పెంపుకు కాలయాపన చేస్తుందని అవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం 2011నుండి వికలాంగులకు 300 రూపాయలే పెన్షన్ ఇస్తుందాని ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ 3000 లకు పెంచాలని డిమాండ్ చేశారు. డిసెంబర్లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో 15 శాతం మంది వికలాంగులు ఉన్నారని, వారికి సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని,పెంచన్ 6000 పెంచాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, బ్యాక్ లగ్ పోస్టుల అవకాశాలు కల్పించాలని, ఆర్థిక రుణాలు, ఉపపరికారాలు అందజేయాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ రంగాల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు వికలాంగులకు ఇవ్వాలని కోరారు. అదనంగా, వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని, వికలాంగుల విద్యా అభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానం ఏర్పాటు చేయాలని, 2016 ఆర్పిడి చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు, షాద్ నగర్ డివిజన్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, కృష్ణయ్య,రమేష్, సుగనయ్య, బేబీ కాజు, ఆర్మియన్ శేహిన్, ఓసియా బేగం, సంతోష, సయతి, కుషుమ, మనీలా,మల్లేష్, శ్రీనాథ్, మసూద్, అంజయ్య కిష్టయ్య, అబ్దుల్ గఫీర్, యాదయ్య, శ్రీకాంత్, తదితరుల పాల్గొన్నారు.





# ప్రభుత్వ మైనార్టీ, గురుకులాల విద్యార్థుల సమస్యలపై పోరాడుతాం...

బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్..
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్






సోమవారం రోజున బిఆర్ఎస్వి పోరుబాట కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, ఆధ్వర్యంలో ఇందిరానగర్ మైనార్టీ బాలికల పాఠశాలను సందర్శించారు, విద్యార్థులను వారి యొక్క సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు, మెరుగైన పోషక విలువలు గల ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని బాలికలను అడిగారు అనంతరం ఉపాధ్యాయుల తో మాట్లాడుతూ పిల్లలకు ఇవ్వాల్సిన నాణ్యమైన ఆహారం నీటి వసతులను, టాయిలెట్ల శుభ్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సమస్యలు ఎదురైతే హెల్ప్ లైన్ నెంబర్ 8522044336 గల ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలని వివరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో కొమ్ము నరేష్ మాట్లాడుతూ గురుకులాల పోరుబాటపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండలాల లోని అన్ని గురుకుల పాఠశాలలను సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటామని కెసిఆర్, కేటీఆర్,ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురుకులాల పోరుబాటపై కమిటీ వేసిందని, రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్,నియోజకవర్గ శాసనసభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, ఆదేశాల మేరకు గురుకులాలను సందర్శించి, విద్యార్థుల సమస్యపై పోరాడుతామని అన్నారు,ఈ కార్యక్రమంలో కొమ్ము నరేష్ తో పాటు విద్యార్థి నాయకులు నల్లగాషా హరీష్,పాతకాల అజయ్,ఎండి రెహమాన్, రేణిగుంట్ల ప్రవీణ్, అఖిల్ మరియు ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ పొన్నగంటి శ్రీలత, శిరీష, వార్డు అధ్యక్షులు ఎండి సలీం, పానికారి రమేష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు....

# నిజాంపేట్ రాజీవ్ గృహ కల్పకు బస్సు సౌకర్యం

కొలను హన్మంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్ప గత 10 సంవత్సరాలనుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతూ గత ప్రభుత్వంలో ఎంతోమంది నాయకులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకొనే పరిస్థితి లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వారి బాధలను విన్నపించుకోగా కూకట్ పల్లి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కలిపించించారు ఈ సందర్బంగా కాలనీ వాసులు హన్మంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ హయంలో నిర్మించిన రాజీవ్ గృహ కల్ప కాలనీ కి మళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంబరాలలో బస్సు సౌకర్యం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేసారు.అదే విదంగా ప్రభుత్వ చౌకదరల దుఖానాన్నీ సందర్శించి గడిచిన మొదటి సం.. లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు అంజద్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి , రాంచందర్ నాయక్, రవి, మర్తమ్మ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు పోరాటాలకుసిద్ధంగాఉండాలి

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



టీఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండల మహాసభ చందన హైస్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి జిల్లా టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య హాజరయ్యారు.ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి మమత ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి వెంకట రెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ముకర్ల యాదయ్య ఉపాధ్యాయుల ఉద్దేశించి వృత్తినిబద్ధతతో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని సూచించారు అదేవిధంగా పెండింగ్లో ఉన్న నాలుగు డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, కేజీబీవీ ,మోడల్ స్కూల్ ,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన బిల్లులను విడుదల చేయాలని, 317 జీవో సమస్యలను పరిష్కరించాలని, పి ఆర్ సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల కొరకు నిరంతరం పోరాడుతుందని కాబట్టి ఉపాధ్యాయులందరూ సంఘం పిలుపునిచ్చినప్పుడు పోరాటానికి సిద్ధంగా ఉండాలని సూచించారు ఈ మండల మహాసభలో పాత కమిటీ రద్దయి నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడిగా కంబాలపల్లి శ్రీను ,ప్రధాన కార్యదర్శిగా సిద్దగోని పరమేశం, ఉపాధ్యక్షులుగా బి సునంద, మరియు పి విజయ ప్రతాప్,కోశాధికారిగా కాజా షరీఫ్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా జగన్ వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ గా వి నరేష్ జిల్లా మహా సభ ప్రతినిధులుగా వెంకట్ రెడ్డి, ఐ వెంకటేశ్వర్లు ,మట్టయ్య ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్ నాగభూషణం , ఐ వెంకటేశ్వర్లు, శ్రీరాములు, మట్టయ్య , జి వెంకటేశ్వర్లు ,నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయం వద్ద బీజేపీ నిరసన కార్యక్రమం

"ఆరు గ్యారంటీలు – 60 పథకాలు" పేరిట ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. "ఆరు గ్యారంటీలు – 60 పథకాలు" పేరిట ప్రజలను మోసం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, రాజేంద్రనగర్ కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్క వేణుగోపాల్, బీజేపీ నేతలు ఆరోపించారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వ విఫలమైందని వారు పేర్కొన్నారు. విజయోత్సవాలు నిర్వహించడం ప్రజలను మరింత అవమానించడం మాత్రమే అని కూడా వారు ఆరోపించారు.బీజేపీ నేతలు ప్రభుత్వ వైఫల్యాలను వివరించి, ఆర్డీఓ కార్యాలయంలో అధికారులకు ఛార్జిషీట్ అందజేశారు. ప్రజా సంక్షేమం, హామీల అమలు, పథకాల ప్రామాణికత వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచి, "మోసపోయిన ప్రజల తరఫున పోరాడుతామని" ప్రకటించింది.

# గ్రేటర్ వరంగల్ మహా నగర అభివృద్ధి పై కార్యాలయంలో సమీక్షా సమావేశం...

పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్, %ఖఖణూ% చైర్మన్, కలెక్టర్, కమిషనర్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ మహా నగర అభివృద్ధిలో భాగంగా ఈ రోజు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రఖాళీ చెరువు పూడికతీత,రోడ్ల వేడల్పు,పార్కింగ్,వెజ్ నాన్ వెజ్ మార్కెట్,రెండు పడకల ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,నగర్ మేయర్ గుండు సుధారాణి, %ఖఖణూ% చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య, %+ఔవీజ% కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే ...ఈ సందర్భంగా సమీక్షా సమావేశంలో భద్రఖాళీ చెరువు పూడికతీత పనులలో వేగవంతం చేయాలని,వచ్చే వర్షాకాలం నాటికి చెరువు నీటితో ఉండేలా పనులను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.పూడికలో వస్తున్న మట్టి వ్యవసాయ అదారిత రైతులకు అందించేలా చూడాలని కోరారు.చెరువు పునరుద్దరణ పనులలో నిధుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.నగరంలో రవాణా పెరుగుతున్న దృష్ట్యా ప్రధానంగా 5 ప్రధాన రోడ్డులను విస్తరణ చేయాలనీ చర్చించారు అందులో భాగంగా సీపీఓ కార్యాలయం నుంచి ఎంజీఎం రోడ్డు,హనుమాన్ దేవాలయం నుండి అలంకార్ జంక్షన్ రోడ్డు,కాంగ్రెస్ భవన్ నుంచి కేయూసీ రోడ్డు,అంబేద్కర్ జంక్షన్ నుంచి ఎన్జీవోస్ కాలనీ వరకు రోడ్డు,కాజీపేట జంక్షన్ నుంచి సోమిడి వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని అందుకు అంగుణమైన ప్రణాళికలు సిద్ధం చేయాలనీ నిర్వహించడం జరిగింది.పైలట్ ప్రాజెక్ట్ క్రింద తోలుత %వీ+వీ% నుంచి పోలీస్ హెడ్ క్వార్టర్ వరకు గల రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించడానికి ప్రణాళికా రూపొందించాలని సూచించారు.నగర సమగ్రభివృద్ధి దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ కి అనుగుణంగా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారుట్రాఫిక్ అంతరాయలకు ప్రధానంగా మారిన చిరు వ్యాపారుల సముదయాలను ఎకికృతం చేయాలనే ఉద్దేశ్యంతో రూ. 9.40కోట్లతో వెజ్ -నాన్ వెజ్ మార్కెట్లను అభివృద్ధి చేసిన తరుణంలో ప్రధాన కూడలిలా వద్ద ఉన్న పండ్ల,పూల, కూరగాయల,మాసం వ్యారులను సమికృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్లలో వ్యాపారం చేసుకునే పటిష్టంగా చర్యలు చేపట్టాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు.సంక్రాంతికి రెండు పడకల ఇల్లు...పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను సంక్రాంతి పండుగకు అందించేలా సమయత్తం కావాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు.అందుకుగాను నియోజకవర్గంలో ఉన్న 26 డివిజన్ లకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి నివేదికలు అందజేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్, ఇరిగేషన్, %ఖఖణూ, =ఒదీ% శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు.వర్చువల్ విధానంలో పారా మెడికల్ , నర్సింగ్ స్కూల్ , ట్రాన్స్ జెండర క్లినిక్ ప్రారంభోత్సవం.
మెదక్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభించారు.పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్ మెడికల్ ప్రిన్సిపల్సలి రవీందర్ కుమార్,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి.ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది):




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ పద్దతిలో పారామెడికల్, నర్సింగ్ స్కూల్, ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మైత్రి మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ప్రారంభించగా, స్థానికంగా జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు,మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి, డి సి హెచ్ ఎస్ సూపరిండెంట్ శివ దయాల్ , ప్రొఫెసర్ శాంత కుమారి,, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి శాంత కుమారి, వైస్ ప్రిన్సిపల్ వాణి పద్మజ వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్దులకు దుప్పట్లు పంపిణీ

పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా నాగేశ్వరరావు
ప్రజా గొంతుక డిసెంబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో ప్రజా విజయోత్సవాలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీ చేసిన సందర్భంగా జగన్నాధపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,రైతు,అడపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలోని 125 మంది వృద్దులు,పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడపా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు బాగుంటేనే రాజ్యం శుభిక్షంగా ఉంటుందనే నినాదంతో రాష్ట్రంలో రైతుల శ్రేయస్సు కోసం రైతుల కు 2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా,పండించిన ధ్యానం కు రైతులకు క్వింటాకు 500 బోనస్ వంటి ఎన్నో పథకాలతో రాష్ట్రంలో రైతులను రాజులను చేస్తుందన్నారు.ప్రభుత్వ పాలన 11 నెలలు పూర్తి చేసుకొని,ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా పేదలకు వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కారం సుదీర్,వాడే శేషగిరి,గ్రామస్తులు కుంజా వెంకటేశ్వర్లు,కుంజా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అనే సినిమాకు ఎండ్ కార్డ్ పడినట్లే.. రాంప్రసాద్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నేతన్నల జీవితాలతో ఆటలాడింది బీఆర్ఎస్ పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఆరోపించారు. ఇవాళ ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ బతుకమ్మ చీరల పేరుతో సూరత్ నుంచి చీరలు తెప్పించి రాష్ట్రంలోని నేతన్నల జీవితాలను ఆగం చేశారని ఫైర్ అయ్యారు. బతకమ్మ చీరలు మహిళలు కట్టుకోవడానికి పనికి రాకపోతే పంట చేలకు రక్షణగా రైతులు వాడారని గుర్తు చేశారు. కేబినెట్‌లో మహిళలకు స్థానం కల్పించని చరిత్ర గులాబీ పార్టీదేనని ధ్వజమెత్తారు. బతుకమ్మ చీరలను అసలు మహిళలు ఆనందంగా కట్టుకున్నారా అని ప్రశ్నించారు. పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించినా ఒక్క డీఎస్సీ కూడా వేయని ఘన చరిత్ర బీఆర్ఎస్ సర్కారుదేనంటూ సెటైర్లు వేశారు. ఆనాడు సకల జనుల సర్వే చేయించి నివేదికలను అటకెక్కించిన ఘనత ఆ మహానుభావులకే చెందిందని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ బీసీలకు అనుకూలమా.. కాదా చెప్పాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా పద్ధతిలో అన్ని వర్గాల వారికి సమానంగా సంక్షేమ ఫలాలు దక్కాలని తెలిపారు. అందుకే తమ ప్రభుత్వం సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. నిరుద్యోగుల నోట్లో మట్టికొడుతూ.. గ్రూప్-1 పేపర్లను లీక్ చేశారని ఆక్షేపించారు. బీఆర్ఎస్ అనే సినిమాకు ముగింపు కార్డు పడిందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ దుయ్యబట్టారు.

## గిరిజన బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా సహకారంతో,
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 02:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రం నాను తాండకు చెందిన దేవ సోత్ డెవిల్లి అనారోగ్యం కారణం వల్ల హాస్పిటల్ చికిత్స నిమిత్తం 12 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తాజా మాజీ జడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్తా సహకారపు బాధిత కుటుంబానికి గిరిజన తాండ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్, కిషన్ నాయక్, సుశీల సురేష్, సురేష్, జ్యోతి శీను, తదితరు తండావాసులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వెంకట్రామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 02 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం పోతులబోగూడ గ్రామానికి చెందిన మంద నాగులు ఆదివారం రాత్రి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం గ్రామస్తు ద్వారా తెలుసుకున్న శివంపేట మండల ప్రజా సేవకులు ఆపద్బాంధవుడు పాక్స్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి 5,000 వేల రూపాయలు వారి కుటుంబానికి గ్రామ అధ్యక్షులు మరియు గ్రామ పెద్దల ద్వారా అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలా గా అండ ఉంటానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ దశరథ చాపల్లి వెంకటేష్, చపల్లి బిక్షపతి, మంద స్వామి,నర్సింలు, లక్ష్మణ్,మహేష్ ,అశోక్, గణేష్, బాబు,రాజు,ప్రవీణ్, ఆంజనేయులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుంట్ల రాజేశ్వర్ రెడ్డి వివాహ మహెూత్సవం సందర్భంగా సోమవారం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే కూచుకుంట్ల రాజేశ్వర్ రెడ్డి దంపతులకు దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాస్ రావు,దేవస్థాన కమిటీ డైరెక్టర్ పవన్,ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన వృద్ధులకు శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం దగ్గర దుప్పట్ల పంపిణీ చేశారు.శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు.శ్రీ ఉమామహేశ్వర చైర్మన్,ఈవో ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లోక్య నాయక్,మాజీ సర్పంచ్ లాచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో పోలి పాడ్యమి దీపారాధన

భక్తిరత్న రామకోటి రామరాజు గజ్వేల్ ప్రజా గొంతుక



కార్తీకమాసం నెల రోజుల పాటు రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం మహాశివునికి అభిషేకాలు నిర్వహించారు.అనంతరం చివరి రోజైన పోలి పాడ్యమి సందర్భంగా ప్రవహించే నది తీరనా గంగలో అరటి డోప్పలో దీపాలు వెలిగించి నదిలో వదిలిపెట్టడం శ్రేష్టమని సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సోమవారం పాండవుల చెరువులో వదిలిపెట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కోటి పుణ్యాల ఫలితమే ఈ కార్తీకమాసం అన్నారు. శివునికి శ్రేష్ఠమైన ఈ మాసం అంతా కూడ అన్ని దేవాలయాలకు భక్తులు కార్తీక దీపారాధన చేసి భగవంతుణ్ణి వేడుకుంటారన్నారు. నది తీరనా దీపం సమర్పించడం శ్రేష్టం అన్నాడు.

## నిష్ట నియమాలతో చేసే దీక్ష అయ్యప్ప దీక్ష

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం నాడు అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను గర్దాసు శ్రీను-వాణి దంపతుల 25వ పెళ్లి వార్షికోత్సవ సందర్భంగా అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు.అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతు చౌటుప్పల్ ప్రాంతంలో అయ్యప్ప దేవాలయం నిర్మించుకోవడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యఫలం అయ్యప్పలు ఎంతో నిష్టతో కష్టపడి దీక్ష చేసి కేరళ రాష్ట్రంలో ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్పను దర్శనం మాల వేసుకున్న స్వాములు దర్శనం చేసుకోవడం వాళ్ళ జన్మను ధన్యం చేసుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మరియు గురు స్వాములు తూర్పాటి శంకర్ చింతల సాయిలు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ తిరందాసు జగన్నాథం బోరేం రాజశేఖర్ రెడ్డి కుంటల శశికాంత్ చోళ్ళోజు పాండురంగ చారి ఉప్కగుల నాగరాజు పల్సం రాజేష్ పాలమాకుల అశోక్ పాశం కృష్ణ కోక్కు సైదులు పస్తం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ జరిగే సిపి ఐయం బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా: డిసెంబర్: 02





నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహించనున్న సిపిఐ(ఎం) జిల్లా మహాసభలనేపథ్యంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభను జయప్రదంచేయాలని సి పిఐ యం పార్టీ డిసెంబరు నెల 2,3,4 తేదీలలో మిర్యాలగూడలోజరుగుతున్న సభలకు ప్రతి ఒక్కరూ హాజరయి విజయవంతం చేయాలనికోరారు. పార్టీ ప్రముఖులు, ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలనువివరించేందుకు కే వి పి యస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడి రెక్క రాధిక ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పెంటమల్ల సుకన్య, సాయమ్మ, చంద్రకళ, లక్ష్మమ్మ, అమృతమ్మ, మంగ, వెంకటమ్మ ,తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## సింగపురం ఇందిర గారిని కలిసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా /ప్రతినిధి:



ఈరోజు హైదరాబాద్ లోని టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి సింగపురం ఇందిర ఇంటికి విచ్చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇందిర శాలువాతో సన్మానించారు.అనంతరం ఇరువురు ప్రత్యేకంగా భేటీ అయి తాగా రాజకీయ పరిస్థితులపై నియోజకవర్గంలోని పరిస్థితుల గురించి క్లుప్తంగా చర్చించుకున్నారు.

## పేదల విద్య కోసం "శంకరుడి" యజ్ఞం



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు తమ వంతు బాసటగా నిలుస్తాం షాద్ నగర్ బీఏఎం డిగ్రీ కళాశాల సీనియర్ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఎలుకుర్తి నాగరాజ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

పేదల విద్యార్థుల కోసం యజ్ఞం చేపట్టిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన గొప్ప ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, ఆయన ప్రయత్నానికి తమవంతు సహకారం అందిస్తామని షాద్ నగర్ బీఏఎం డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ ఎలుకుర్తి నాగరాజ్ తెలిపారు.సోమవారం, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం కోసం ఒక లక్ష రూపాయల చెక్కును నాగరాజ్ ఎమ్మెల్యే శంకర్‌కు అందజేశారు. 8 కోట్ల రూపాయలతో నిర్మాణమవుతున్న ఈ కళాశాల భవనం పేద విద్యార్థుల కోసం శంకర్ చేపట్టిన అద్భుత ప్రయత్నమని, ఇది నియోజకవర్గ చరిత్రలోనే ఒక మైలురాయి అని నాగరాజ్ కొనియాడారు.నాగరాజ్ మాట్లాడుతూ, "డబ్బు అందరూ సంపాదిస్తారు కానీ, సమాజానికి సేవ చేయడంలో నిబద్ధతతో వ్యవహరించే వ్యక్తులు అరుదు. ఎమ్మెల్యే శంకర్ విద్య కోసం చేస్తున్న ఈ యజ్ఞం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. తన వంతు భక్తిగా 1 లక్ష రూపాయలు సమర్పిస్తున్నాను. ఈ గొప్ప కార్యక్రమానికి మరెందరు ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉంది," అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాగరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మకర కమిటీ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ యజ్ఞం విద్యారంగంలో గొప్ప మార్పులకు దోహదపడుతుందని అందరూ అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞాపన మారం శ్రీనివాస్..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: మిర్యాలగూడ నల్లగొండ జిల్లా :డిసెంబర్: 02



పార్లమెంటు సమావేశాలలో విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కీలక విజ్ఞాపనలు కేంద్ర ప్రభుత్వానికి విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున మరం శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రధాన విజ్ఞాపనలను వివరించారు. ఆయన సూచించిన ప్రధాన అంశాలు: 1. సమగ్ర కులగణన: దేశవ్యాప్తంగా అన్ని కులాల నివాసితులను ఐక్యంగా కలిపే మార్గం సమగ్ర కులగణన అని అభిప్రాయపడ్డారు. 2. చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు: బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లను చట్టసభల్లో కట్టుదిట్టంగా అమలు చేయాలన్న డిమాండ్ చేశారు. 3. మహిళ రిజర్వేషన్లలో ఓబీసీ మహిళల సబ్ కోటా: మహిళలకు రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 4. విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు: విద్యారంగం, ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు సముచిత రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలి. 5. ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు: కేంద్ర కేబినెట్లో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయాలి. 6. బీసీ విద్యార్థులకు 100% ఫీజు రియింబర్స్‌మెంట్: బీసీ విద్యార్థులకు పూర్తిగా ఆర్థిక మద్దతు అందించేందుకు జాతీయ స్థాయి ఓబీసీ సబ్ ప్లాన్ రూపొందించాలి. 7. అట్రాసిటీ కేసుల లేకుండా చట్టం అమలు: బీసీలపై అట్రాసిటీ కేసుల నియంత్రణకు కఠినమైన చట్టాలు అవసరమని పేర్కొన్నారు.విజ్ఞాపన మూలం:మారం శ్రీనివాస్,రాష్ట్ర సహాయ కార్యదర్శి,విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం.ఈ విజ్ఞాపనను కేంద్ర ప్రభుత్వం గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జాతీయ వాయు కాలుష్య నియంత్రణ దోనోత్సవ మరియు ఎయిడ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ప్రతినిధి:

జాతీయ వాయు కాలుష్య నియంత్రణ దినోత్సవ మరియు ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం పై హనుమకొండ జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భద్రకాళి ఆలయ అర్చ్ ఆవరణ నుంచి కేఎంసీ వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జెండా ఊపి కార్యక్రమానికి ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి,ప్రజా పాలన విజయోత్సవాల నియోజకవర్గం పర్యవేక్షకులు శ్రీ అరపెల్లి మోహన్.ఈ కార్యక్రమలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి, వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చిరు వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండ్లు మరియు కూరగాయల వ్యాపారస్తులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు సమావేశాన్ని నిర్వహించారు.పలు సమస్యలను చిరు వ్యాపారస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మార్కెట్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మిగిలిపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు.ప్రతి ఒక్కరు లైసెన్స్ తో వ్యాపారం చేయాలని,రోడ్ల పై వ్యాపారం చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా,నిబంధనలను ప్రకారం వ్యాపారం చేయాలని తెలిపారు.మార్కెట్ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు,లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రస్తుతం ఉన్న మార్కెట్ వినియోగదారులకు అందుబాటులో ఉందని,మరొక ప్రదేశానికి తరలించరాదని ఎమ్మెల్యేని వ్యాపారస్తులు కోరారు.

# ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పైన, నిరసనగా బైక్ ర్యాలీ







తెలంగాణ బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ ఋ-బానోత్ జ్యోతి నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :హైదరాబాద్ :డిసెంబర్:02

భారతీయ జనతా పార్టీ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు 01-12-2024రోజున జూబ్లీహిల్స్ నియోజకవర్గం, లంకల దీపక్ రెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల హామీలను విఫలమైంది, ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పైన, నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావు, పాల్గొన్నారు,మరియు ఎస్టీ మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్, జూబ్లీహిల్స్ కన్వీనర్ గంగరాజు,రాష్ట్ర పదాధికారులు,జిల్లా పదాధికారులు మండల పదాధికారులు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ పనుల గురించి అధికారులతో చర్చించిన మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల పట్టణంలో సర్వీస్ రోడ్డు వెంబడి నిర్మిస్తున్న కెనాల్(కాలువ)పనులను పరిశీలించినమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు.సర్వీస్ రోడ్డు మున్సిపల్ కాంప్లెక్స్ దగ్గర నుండి గాంధీపార్క్ వరకు కలియదిరిగి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి హైవే అథారిటీ భీమ్సేన్ చౌదరి, ప్రాజెక్ట్ మేనేజర్ మరియు సంజీవ అథారిటీ మేనేజర్ తో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహా రెడ్డి, ఎంఆర్వో హరికృష్ణ, ఇరిగేషన్ డి ఈ రాజవర్ధన్ రెడ్డి తో సమావేశం ఏర్పాటు చేసి వర్షాకాలంలో వచ్చినటువంటి వరద నీటి సమస్య పరిష్కారం దిశగా తగు సూచనలు తెలియజేయడం జరిగింది. తదనంతరం తంగడిపల్లి రోడ్డులో ఉన్నటువంటి నాగులకుంట సుందరీకరణ పనులను పర్యవేక్షించి ఇంజనీరింగ్ సెక్షన్ వారికి ఇరిగేషన్ వారికి కల్వర్టు నిర్మాణం గురించి తగు సూచనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు,ఉబ్బు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేన రెడ్డి,టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్ బండమీద మల్లేష్, మొగుధాల రమేష్, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగది మతి స్థిమితం లేని ఆరోపణలు,ఇక నైనా మానుకో

ఎమ్మెల్యే వివేక్ ను విమర్శించడం తగదుమాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



మొన్న భాగ్యనగరంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ విజయవంతం కావడం తో మతిస్థిమితం కోల్పోయిన ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ సభ నిర్వాహకులు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం తగదు అని మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మాలలు లేరు అనుకున్న మందకృష్ణ మాదిగకు మాలల సింహగర్జనతో మాలలు తగిన బుద్ధి చెప్పిరని అయన అన్నారు.మాలలు తమ హక్కుల కోసం ఐక్యమతంతో పోరాటం చెస్తే జీర్ణించు కోలేక లేని పోని ఆరోపణలు చేస్తున్నాడు.ఇక నైనా మానుకోవాలని అయన అన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్ స్వామి పై ఉద్దేశ పూర్వకంగానే మంద కృష్ణ ఆరోపణలు చేస్తున్నారని%ఎ%మాల ప్రజా ప్రతినిధులు కు యావత్ మాలలు అండగా ఉంటారని ఆయన అన్నారు.

# జిమ్ సెంటర్ ఓపెనింగ్



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

శంబునిపేట,రంగశాయిపేట జంక్షన్ కు కూతవేటు దూరంలోని మాధవ ఆసుపత్రి పక్కన నూతనంగా ప్రారంభమయిన కేర్ ఫిట్ నెస్ జిమ్ ను పరిశీలిస్తున్న బాడి బిల్డర్లు జిమ్ ప్రోప్రైటర్ రహమాన్ మాట్లాడుతూ వ్యాయామం ప్రతీ ఒక్కరి జీవితంలో నిరంతర కార్యక్రమంగా కొన సాగాలని అన్నారు. సీనియర్ బాడీ బిల్డర్ శ్రీపాద రామాచారీ మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా పురుషులు, మహిళలు నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు మానసికంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ జిమ్ ను మన శంభుని పేట మరియు రంగ శాయి పేట ప్రజలు ఉపయోగించు కొనాలని అన్నారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో శ్రీపాద రామాచారీ, కత్తెరపెల్లి ప్రవీణ్,కేడల ప్రసాద్,కలకోట్ల ప్రమోద్,ఎల్లగౌడ్,వరుణ్,రాజు,శ్రీనివాస్,సట్ల సనత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ డిసెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బొడిగె లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు బొడిగె నరసింహ వారి సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు

# వివిధ పథకాలపై ప్రగతి నివేదిక మరియు అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన -ప్రజా విజయోత్సవాలును నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా చేనేత మరియు జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో 03-12-2024 న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న పద్మావతి ఫంక్షన్ హాల్ లో నందు ఉ.10.00 నుండి మ.12.00 వరకు తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు అమలు చేస్తున్న వివిధ పథకాలపై ప్రగతి నివేదిక మరియు అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేస్తున్నారు.కావున మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ పురం మండలాల్లో ని చేనేత కార్మికులు మరియు ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సుర్వి నరసింహ గౌడ్ చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలియజేసారు.

# శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయంలో ముగిసిన కార్తీక పూజలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయంలో కార్తీకమాసం ను పురస్కరించుకొని నెల రోజులు గా జరుగుతున్న కార్తీక మాసం పూజలు పోలి స్వర్గంతో ముగిశాయని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయంలో నంది వాహనం, శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి దేవాలయం చుట్టూ ఇరవై ఒక్క ప్రదిక్షణలు చేసినట్లు తెలిపారు. గత 30 రోజులుగా పూజలు అందుకున్న ఆకాశదీపానికి పూజ నిర్వహించి పరిసమాప్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయం సహాయ అర్చకులు సాగర శర్మ, ఆలయ సిబ్బంది సతీష్, అయ్యన్న సైదులు, సాయి రెడ్డి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు కలెక్టర్ నగేష్





ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి):

సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్లు గ్రామంలో ముఖ్యమంత్రి గారి పర్యటనకు వెళ్లి జిల్లా పాలన అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ నగేష్ ,మెదక్ జిల్లా తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే సమయంలో మెదక్ మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజు చిన్న శంకరం పేట మండల కేంద్రంలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించుకుని బైక్ పై ప్రయాణం చేస్తుండగా కొరివి పల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలోబైకు అదుపుతప్పి రోడ్డుపై పడడం జరిగింది. అదే సమయంలో మెదక్ వైపు వస్తున్న జిల్లా పాలన అధికారులు ప్రమాద దృశ్యాన్ని చూసి వాహనాలను ఆపి హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స నిమిత్తం వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు .జిల్లా పాలనాధికారులు చూపించిన మానవతా దృక్పథానికి ప్రజలు హర్షిస్తున్నారు.

# గురుకులాలను రాజకీయం చేయడం సరికాదు

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పి. పవన్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



గురుకులాలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయాలు చేయడం సరికాదని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి పి.పవన్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.కేసీఆర్ హయాంలో గురుకుల సెక్రటరీగా పనిచేసిన మీరు నియంతలా ఎలా వ్యవహరించారో అందరికీ తెలుసునని,ఉపాధ్యాయును మీరు ఎంతగా వేధించారో ఎవరిని అడిగిన చెబుతారని ఆయన ఆరోపించారు. మీ హయాంలో కొన్ని వందల సార్లు పురుగుల భోజనం పెట్టడం,కనీసం స్నానం చేయడానికి సబ్బులు కూడా ఇవ్వలేని ఉదంతాలు ఎన్నో సార్లు బయటి రాలేదా అని ప్రశ్నించారు.ఇప్పుడు మీరు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో దాదాపు 15 వేల మందికి పదోన్నతులు,11 వేల మందిని ప్రభుత్వం నియామకం చేసింది..మీకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లోనే 30 శాతం మెస్ చార్జీలు పెంచడం, పాఠశాలలు తెరిచే నాటికి పిల్లలకు పుస్తకాలు,యూనిఫాంలు ఇచ్చి మెరుగైన భోజన అందిస్తుంటే ఓర్వలేకనే మీరు రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## ఇన్స్పైర్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ఎంపిక అయిన ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని మధుప్రియ

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని మధుప్రియ ఇన్స్పైర్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపిక హనుమకొండ జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని మధుప్రియ ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయింది వరి సంచులలో లోడు చేయడానికి ఒక లిఫ్ట్ ప్యాడి బ్యాగ్స్ లోడింగ్ అనే ప్రాజెక్టు అంశాన్ని పాఠశాలలో విద్యార్థుల ముందు రైతులు ధాన్యాన్ని సులభతరంగా సంచుల్లోకి ఎలా పంపగలరు అని చెప్పే లిఫ్ట్ వర్కింగ్ మోడల్ ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హనుమకొండ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఇన్స్పైర్లో పాల్గొన్న విద్యార్థులు మధుప్రియ,రిత్విక,కార్తీక్, మనోజులకు ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన సైన్స్ ఉపాధ్యాయులు కవిత,సురేష్, లను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి అభినందించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ,కిరణ్మయి రామకృష్ణ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు ఇచ్చిన హామీలు మరచి 6 అబద్ధాలు 66 మోసాలు చేసింది..

బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు.
ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 420 దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేయడం జరిగిందని గంగిశెట్టి రాజు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా కమలాపూర్ నుండి హుజురాబాద్ టౌన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించటం జరిగింది. బైక్ ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం కోసం బిజెపి కార్యకర్తలు పనిచేయాలని గంగిశెట్టి రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి కరుణాకర్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మండల అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, కమలాపూర్ అధ్యక్షలు అశోక్రెడ్డి, వీణవంక అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ అశోక్, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, హుజూరాబాద్ పట్టణ కమిటీ, బూత్ అధ్యక్షులు జిల్లా పదాధికారులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మాసాయిపేట వనరుల కేంద్రానికి సిబ్బందిని నియమించాలి:

మాసాయిపేట తపస్ మండల అధ్యక్షులు భద్రయ్య.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 02 :



మెదక్ జిల్లా. మసాయి పేట్ మండల వనరుల కేంద్రానికి %వీ. ×. వా%, కంప్యూటర్ ఆపరేటర్ ను మరియు మెసెంజర్ ను నియమించాలని మసాయి పేట్ మండల తపస్ మండల అధ్యక్షులు భద్రయ్య కోరారు, మండలనికి రెగ్యులర్ %వీజూ% ను నియమించి దాదాపు నెల రోజులు గడుస్తున్న సిబ్బంది లేకపోవడంతో ఉపాధ్యాయులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఝాన్సీ పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యలపై వచ్చిన వచ్చిన, ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను డిఆర్ఓ భుజంగరావు స్వీకరించారు.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి):



సోమవారం జిల్లా కలెక్టర్ ప్రధాన కార్యాలయంలో, ప్రజావాణి, కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి ప్రజల నుండి పించన్ -04, ధరణి-37, ఇందిరమ్మ ఇండ్లు,-02ఇతర సమస్యలు-29 మొత్తం -72 దరఖాస్తులు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని పరిష్కారం కాని అంశాన్ని క్షుణ్ణంగా వివరించి ప్రజావాణి పై ప్రజలకు నమ్మకం ఏర్పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవేసేందుకు కృషి చేయాలని చెప్పారుప్రజల వద్ద నుంచి వచ్చిన దరఖాస్తులను సత్వర పరిష్కారానికి సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో , ఇతర జిల్లా అధికారులు, సంబంధిత శాఖ సిబ్బంది పాల్గోన్నారు.

## రామలింగేశ్వర కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన

చైర్మన్, వైస్ చైర్మన్ చేతుల మీదుగా భూమి పూజ
ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 02, నాగారం.



మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డ్ రామలింగేశ్వర కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.15.00 లక్షలతో చేపట్టుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రారెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి, పాల్గొన్నారు. అదేవిధంగా మాధవ కృష్ణ రెసిడెన్సి వాసులైన ఎస్ దీప్ కుమార్, రాకేష్, రెసిడెన్సి వాసులు, మహిళలు పాల్గొని తమ కాలనీ సిసి రోడ్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, అనంతరం వెంటనే స్పందించిన చైర్మన్ కాలనీవాసులకి రోడ్డు సమస్యను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## గూడూరు శ్రీ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు.

హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 02 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామంలో శ్రీమన్మహగణాధిపతి సహిత పార్వతి సోమేశ్వర స్వామి సనాతన పురాతన దేవాలయము (గుడి ఊరు)గూడూరు నందు సోమవారం రోజు మార్గశిర్ష శుద్ధ ప్రతిపద సోమవారము రోజున ఉదయం ప్రాతక్కాల పూజ జరుపబడింది. ఈ కార్యక్రమము గుడి ఊరు నివాసి సీనియర్ న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్ 44వ వివాహ దినోత్సవము సందర్భముగా వారి యొక్క అనుమతితో దేవాలయంలో నమ్మక చమక అభిషేకము మరియు దుర్గాసూక్తము పారాయణము జరిగినది ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరియు పత్రాల దేవేందర్ గౌడ్ దంపతులు, గ్రామ నివాసి కొత్త గొల్ల యాదగిరి యాదవ్,మహేష్ యాదవ్ దంపతులు, చిన్న గొట్టిముక్కుల నివాసి హనుమంతరావు, దంపతులు కమలయ్య గారి సత్యనారాయణ,బల్కంపేట్ భాస్కర్,వజ్జే రాజు వజ్జే శ్రీనివాస్ కొంతన్ పల్లి సత్యనారాయణ కొత్త కుమ్మరి ప్రకాష్ అజయ్ గారు సోమేశ్వర స్వామి భక్తులు పాల్గొనడం జరిగింది.

## ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగ ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమం

ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 02, నాగారం



మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపల్ పరిధిలో మహిళా విభాగ ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమాన్ని 21 గంటలలో 62 మహిళా సభ్యులు సంపూర్ణ సహకారంతో, భారతదేశంలోనే మొదటిసారిగా మహిళ విభాగ్ ఆధ్వర్యంలో జనని హాస్పిటల్ ప్రక్కన అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి నెల అమావాస్య రోజున అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ విచ్చేసి అభినందనలు తెలిపినారు, జై వాసవి మాత ఆశీస్సులతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ అమావాస్య అన్నదాన కార్యక్రమంలో రేణుకుంట్ల రజిత, గుండారి సీతామహాలక్ష్మి, గట్టు సుజాత, ఉడత ప్రసన్న, పబ్బ రేఖ, అయిధ స్వప్న, చిత్తనూరి శోభారాణి, గౌలి స్వర్ణ, రామిని భార్గవి, రాముని రేణుక, ఉప్పలంబి ప్రసన్న, మాదంశెట్టి అరుణ, ఉప్పుగల్లు ఉమారాణి, నాబూరి కృష్ణకుమారి, లింగజ్యోతి, లింగ లత, ఆర్యవైశ్య సోదరులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సమాచారాన్ని ఆర్యవైశ్య సంఘం నాగారం మున్సిపాలిటీ అధ్యక్షుడు రేణుకుంట్ల శివశంకర్ గుప్తా తెలియజేశారు.

## ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




తెలంగాణ రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు జరగనున్న ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా మధిర మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మధిర పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంగా అమలు చేస్తున్న ప్రజాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసిన సందర్భాన్ని పురస్కరించుకొని జరిగే ఈ విజయోత్సవాలలో మనమందరం భాగస్వాములం కావాలని, డిసెంబరు 9 వరకు జరిగే విజయోత్సవాలను విజయవంతంగా ముగించాలని ఆకాంక్షించారు.ప్రజా విజయోత్సవంలో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలుగా ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచిప్రథమ స్థానం: ఎన్ శిరీష, ఎం జె పి టి గర్ల్స్, మధిర ద్వితీయ స్థానం : డి కృష్ణ దీపిక, శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్ తెలుగు మీడియం విభాగం నుంచి.ప్రథమ స్థానం కే షైనీ సౌజన్య జి హెచ్ ఎస్ సిరిపురం ద్వితీయ స్థానం: జి వైష్ణవి, జడ్పీజీహెచ్ఎస్ మధిర.విజేతలకు బహుమతులను మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, బాలికొన్నతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతిల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించిన డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్.బి.సాంబశివరావు

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



దేశాయిపేట లోని ఎమ్.హెచ్.నగర్ లో జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్. బీ.సాంబశివరావు సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి ఏం. డి.టి.చికిత్సను వాడితే వ్యాధిని దానివల్ల కలిగే అంగవైకాలను నివారించవచ్చునని తెలిపారు. శరీరం పై తెల్లని ఎర్రని రాగి రంగు మచ్చలు ఆ మచ్చలపై స్పర్శ లేకుండా మొద్దుబారి ఉండడం వల్ల కుష్టి వ్యాధికి భావించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారిని సంప్రదించి సరియైన చికిత్స మందులను వాడాలని పేర్కొన్నారు కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని అని రోగాల వల్లే ఇది ఒకటే అని పాపాల వల్ల దేవుడు శాపం వల్ల రాదని కుష్టి వ్యాధి లెఫ్రి అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. కుష్టి వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వ సహాయంగా 8000 ఇవ్వబడుతుందని పేర్కొన్నారు, కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు గాంధీజీ కలలుగన్న కుష్ఠరాహిత సమాజ స్థాపనలో మనమంతా కృషి చేయాలని, కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. మోహన్ సింగ్ ,జిల్లా ఫిజియోథెరపిస్టు నరసింహారెడ్డి ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్.టి. భరత్ కుమార్ ,డి.పి.ఎమ్.ఓ అనుపమ ,సూపర్వైజర్ జన్ను కొర్నేలు , ఎం.ఎన్.ఓ. కుమారస్వామి, ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వనభోజనాలు


**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



మేడ్చల్ మండలం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని ప్రశాంత వనము ఫారెస్ట్ బ్లాక్ పార్క్ లో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్తీక వనభోజనం, ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, సూరారం ఎస్సై వెంకటేశం ప్రభృతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బ్రాహ్మణ అభ్యున్నతి, సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. గత సంవత్సరం మీ అందరి ఆశీర్వాదంతో తాను అత్యధిక మెజారిటీతో గెలుపొందనని ఈ సందర్భంగా కేపి వివేకానంద గుర్తు చేశారు. బ్రాహ్మణభవనం కోసం స్థలం కేటాయించి వారికి భవన నిర్మాణానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ బ్రాహ్మణులలో పేదవారు అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. త్వరలోనే విదేశాలకు వెళ్లిన బ్రాహ్మణ విద్యార్థులకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా నిధులు మంజూరు అవ్వడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ. శ్రీనివాస్, సూరారం ఎస్సై వెంకటేశంలు మాట్లాడుతూ వనభోజనాల కార్యక్రమం ఫంక్షన్ హాళ్ళలో కాకుండా ఇలాంటి వనాలలో, ప్రకృతి వడిలో చేసుకోవడం, ఇందులో తాము పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సభాధ్యక్షుత వహించిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ బ్రాహ్మణులు అంటే ఒక కులం కాదని అది ఒక వ్యక్తిత్వం అని పేర్కొంటూ తదనుగుణంగా తమ జీవన విధానం మార్చుకొని తమ పిల్లలకు ఆచార వ్యవహారాలు, విద్యాబుద్ధులు నేర్పించడం తో పాటు బ్రాహ్మణులంతా ఐకమత్యంగా ఉంటూ సమగ్రాభివృద్ధి సాధించాలని కోరారు. వనభోజనాలు సందర్భంగా వేదపండితులు జనమంచి శశికుమార్, సింహాచలం కార్తీకాచార్యులు, హరి రాఘవేంద్ర, రుద్రావర్జుల సాగర్ శర్మ లో ఆధ్వర్యంలో రుద్రసహిత శివలింగార్చన తో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం నవ్య, సమన్విత, సునీత ల సమక్షంలో చిన్నారులతో నృత్యాలు, పిల్లలకు, పెద్దలకు ఆటపాటలు ఎంతో చక్కగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా గడిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం నిర్వాహకులు.. అతిథులను, దాతలు ముక్కామల హనుమంతరాయ శర్మ దంపతులను, సౌరవ్ సింగ్ ఠాగూర్ లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులను, ఆటపాటల్లో పాల్గొన్న వారిని, సంఘ సభ్యులందరినీ బహుమతులతో పాటు కృష్ణ తులసి మొక్కను బహుమతిగా అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, పరశురామశర్మ, గురజాడ రంగారావు, సంఘం సభ్యులు గద్దం రుచిత రాంబాబు, గీతా శ్రీధరాచార్యులు, హైమ శివభాస్కర్, , లక్ష్మీ సంజీవరావు, అచ్యుతుని ఫణీంద్ర, సాయి, భరత్, దుర్గానాగమోహన్, కోటేశ్వరరావు, మహిళా సభ్యులు మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, శ్రావణి, సూర్య సుందరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వీధులను శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా 2024 డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహలో భాగంగా సోమవారం రోజున మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల ప్రకారం కోరుట్ల లోని అర్బన్ కాలనీలోనీ జీవిపి పాయింట్ నీ శుభ్రం చేసి ముగ్గులు వేశారు. మరియు అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ డిసెంబర్ ఒకటి నుండి తొమ్మిది వరకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని ప్రతి వార్డులో మెయిన్ డ్రైనేజీలు, వార్డులలో ఉన్న మురికి కాలువలు తీయించి ట్రాక్టర్ ద్వారా లిఫ్ట్ చేయించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోనెల మహేష్ మున్సిపల్ జవాన్లు మరియు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం ఏజెన్సీ తో సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం లోని ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత, మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ సభ్యులకు మండల విద్య వనరుల కేంద్రం కోరుట్ల నందు మధ్యాహ్న భోజనం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇందులో మండల అభివృద్ధి అధికారి రామక్రిష్ణ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ను విద్యార్థులకు అందించాలని, వంట పాత్రలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,నీటినిల్వలు ఉండ కుండా చూడాలని, త్రాగునిటీ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ఏజెన్సీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం,సి. ఆర్. పిలు, సి.సి.ఓలు పాల్గొన్నారు.

## వెన్నెల పాలకేంద్రంప్రారంభించిన మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్...



ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు పట్టణ పరిధిలో నూతన వ్యాపార కేంద్రాన్ని వెన్నెల పాలకేంద్రం సోమవారం ఉదయం మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి,వసంత్ రావు గారు,వెంకటేష్ గారు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్న ప్రాసన్న వేడుక

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ముదిగొండ మండలం అమ్మపేట గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీ నందు మునగాల గోపాలరావు - ఉమా దంపతుల కుమారుడు సోను సూద్ అన్న ప్రాసన్న వేడుకను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మునగాల గోపాలరావు మాట్లాడుతూ నా కుమారుని అన్న ప్రసన్న వేడుకకు హాజరై నా కుమారుడు చిరంజీవి సోనుసూదన్ ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో..నాయనమ్మ తాతయ్య( మునగాల కొరివిరయ్య - రాంబాయమ్మ ) అమ్మమ్మ తాతయ్య ( సురపల్లి పాపయ్య -బాలమ్మ ) మేనత్త మేనమామ ( పొంగు కోటేశ్వరావు- జ్యోతి) పెద్దమ్మ పెదనాన్న ( మంద అశోక్- రామలక్ష్మి) బాబాయ్ మునగాల మధు ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ ఇరుగు పుల్లారావు ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ మండలం రిపోర్టర్ మంద అశోక్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఆకస్మికంగా తనిఖీ

వండుతున్న ఆహారాన్ని పరిశీలించిన విద్యా కమిషన్ నెంబర్

ప్రజాగొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మోడల్ స్కూల్లో వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత లోపించకూడదని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ జోత్స్న రెడ్డి చౌటుప్పల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండుతున్న ఆహారాన్ని పరిశీలించారు, కిచెన్ వద్ద అపరిశుభ్రంగా ఉండడంతో శుభ్రంగా ఉంచాలని వంట మాస్టర్ కి సూచించారు. ఆమె వెంట ఎంఈఓ గురువా రావు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు

## కమిషన్ల కక్కుర్తితో ప్లానింగ్ లేకుండా పనులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, సరైన ప్లానింగ్ లేకుండా కమిషన్ల మీద ఆశతో అధికారులు చేపట్టిన పనులు వృధాగా మారాయి. లక్షల్లో ఖర్చు పెట్టిన నిర్మాణాలు నిరుపయోగంగా మారాయి. కొత్తగూడెం మున్సిపాలిటీలో ఇలాంటి పనులు అధికారుల అవినీతికి నిదర్శనంగా మిగలగా.. భారీగా ప్రజాధనం దుర్వినియోగమయ్యిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తోంది.మార్కెట్ నిర్మాణ పనులు హడావుడిగామొదలు పెట్టారు. దాదాపు రూ.30లక్షలతో బేస్మెంట్, ఫ్లోర్ వర్క్స్ చేసి వదిలేశారు. ఇప్పుడు కొత్తగా రూ.4.50 కోట్లతో కూలీ లైన్లోని రైతు మార్కెట్ సమీపంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మిస్తున్నారు. దీంతో ఫిష్ మార్కెట్ కోసం ఖర్చు చేసిన రూ. 30 లక్షలు బూడిదలో పోసినట్లయ్యింది. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వెళ్లే దారిలో దాదాపు రూ. 50 లక్షలతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిరూపయోగంగా ఉంది.సరైన ప్లాన్ లేకుండా కాంప్లెక్స్ నిర్మించడంతోపాటు ఆ ల్యాండ్ కూడా కేసు కోర్టు ఇరుక్కోవడంతో అది కూడా నిరుపయోగంగా మారింది. రైతు మార్కెట్ వద్ద స్ట్రీట్ వెండర్స్ కోసం దాదాపు రూ. 50లక్షలతో నిర్మించిన మార్కెట్ సముదాయాన్ని ప్రారంభించి వదిలేశారు. వీధి వ్యాపారులను ఇక్కడకు మార్చడంలో మున్సిపల్ పాలకవర్గం, ఆఫీసర్లు విఫలమయ్యారు. దీంతో ఆ మార్కెట్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది.

## మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేత..

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 2/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ 11 కెవి విద్యుత్ ఫీడర్ మరమతలు నిమిత్తం నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏఈ విద్యుత్ శాఖ జి .లక్ష్మీ నరసింహారావు ,చుంచుపల్లి మీడియాకు విడుదల చేసినఓ ప్రకటన తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా ఉదయం 08:00 గంటల నుండి మద్యాహ్నం 01:00 గంట వరకు 11%ెజ% రుద్రంపుర్ ఫీడర్ లో మరమ్మతుల నిమిత్తం ఈక్రింది తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈ ప్రాంతాలలో 3 ఇంక్లైన్, 4- ఇంక్లైన్, రుద్రంపూర్, వెంగలరావు కాలనీ, బేరియం తండా, రుద్రంపూర్ తండా , మాయ బజార్, గౌతంపూర్ పరిసర ప్రాంతాలలోని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరు.



## అయ్యప్ప పూజలో పాల్గొన్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి,డిసెంబర్ 2 (ప్రజాగొంతుక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో సోమవారం నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహెూత్సవ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, నర్సింహ సాగర్, గణపతి, రవిశంకర్, భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ ముదిరాజు, రమేష్ అయప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ సమావేశంలో పాల్గొన్న వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్!

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 2 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( కొత్తగూడెం)



ఎన్.టి.యు.సి,ఆఫీస్ నందు 2024 డిసెంబర్ 2 సోమవారం న సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సూచన మేరకు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అధ్యక్షతన జరిగిన ఈ యొక్క సమావేశంలో సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచి కమిటీ మెంబర్స్, ఫిట్ కార్యదర్శిలు పాల్గొన్నారు, రజాక్ మాట్లాడుతూ మొన్న జరిగినటువంటి స్ట్రక్చర్ మీటింగ్లో ఏఐ యు టి సి నాయకత్వం కార్మికుల పక్షాన ఒక్క సమస్యను కూడా సాధించలేకపోయింది. ఐ ఎన్ టి యు సి యూనియన్ సంబంధించి మన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ముఖ్యమంత్రి ,మంత్రుల దృష్టికి తీసుకెళ్లి కార్మిక హక్కులు సాధించడానికి, విశేషమైన కృషి చేస్తున్నారని తెలపడం జరిగింది. కార్మికులకు ఏ సమస్య వచ్చిన ఐ ఎన్ టి యు సి నాయకత్వం ముందుంటుందని, పిట్, బ్రాంచ్ సెంట్రల్ కమిటీలు చొరవతో పని చేస్తూ కార్మికులకు అందుబాటులో ఉంటున్నందుకు అభినందన తెలియజేస్తూనే, రాబోకాలంలో కూడా ఇదే ఉత్సాహాన్ని కనపరచాలని, కాంగ్రెస్ పార్టీని ఐ ఎన్ టి యు సి ప్రగతి పదంలోఉంచడానికి కృషి చేస్తామనితెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో సెంట్రల్ మెంబర్ నాయకులు బూటిక రాజేశ్వరరావు, జిదుల రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, బ్రాంచ్ ట్రెజరర్ భీముడు ,బ్రాంచ్ కార్యదర్శి సైమన్ , ఏం అశోక్ , బాలు, పోచం శ్రీను విప్లవ రెడ్డి,, కాసర్ల సమ్మయ్య , మురళి,వెంకటస్వామి, హిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, గోపి కుమార్, సిహెచ్ కుమార్ స్వామి ,నటరాజ్, శంకర్ బాబు,సత్తార్ భాష, భరత్, నాగమోహన్, భాను కమల్ ,నాగేశ్వరరావు ,రమాకాంత్కా, శ్రీనివాస్, అర్జున్, అఫ్జల్ , దేవేందర్ రాయమల్లు,ఉద్యోగులు,మిత్రులు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులు అందరిని సమానంగా గుర్తించాల్సిందే

తడికల శివకుమార్ బహుజన సమాజ్ పార్టీ ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




పర్ణశాలలో చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారస్తులు అందరిని ప్రభుత్వ అధికారులు సమానంగా చూడాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పర్ణశాలలో చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారస్తుల అందరితో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ను అనుసరించి అందరు సమానులే, అందరికి సమాన హక్కులు కల్పించాల్సిందే, స్ట్రీట్ వెండర్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ లైవ్ లిహుడ్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ 2014)ప్రకారం పర్ణశాల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి ఆనుకుని గత ముప్పై సంవత్సరాలుగా చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారినందరిని ప్రభుత్వం తక్షణమే గుర్తించి భవిష్యత్ లో నిర్మించ బోయే షాపుల కు అర్హులుగా నమోదు చేయాల్సిందే అని అన్నారు భవిష్యత్తులో నిర్మించబోయే కాంప్లెక్స్ లకు సంబంధించి కొంతమంది షాపు యజమానుల పేరు మాత్రమే రాసుకున్నారని మిగిలిన వారి రాయలేదని అన్నారు దీని కారణంగా నిరుపేదలైన చిరు వ్యాపారస్తులు భవిష్యత్తులో నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు శ్రీరామచంద్రుని ఆలయాన్ని ఆధారం చేసుకుని జీవిస్తున్న చిరు వ్యాపారస్తుల పొట్ట అధికారులు కొట్టొద్దని అన్నారు తక్షణమే పునర్ పరిశీలించి అర్హత వున్నవారందరి పేర్లు అధికారులు నమోదు చేసుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం అధికారి స్పందించి అర్హత కలిగిన వాళ్ళని నమోదు చేస్తాము అని హామీ ఇచ్చారు అనంతరం ఆందోళన కార్యక్రమం విరమించడం జరిగింది ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల నారాయణ, తిరుపతమ్మ, వెంకటరమణ, సరోజినీ, వీరమ్మ, ఈశ్వరమ్మ, చిన్నమ్మ, నీలం, అనిత, చిట్టెమ్మ, నర్సమ్మ, జయ్యమ్మ, చిలకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల అభివృద్ధి కోసం కృషి

ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 02, నాగారం.




మేడ్చల్ జిల్లా, నాగారంలోని మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రూ శోభారాణి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మైనారిటీ గురుకులాల పాఠశాలను సందర్శించి అక్కడ అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు పంగ హరిబాబు, వెంకట్ రెడ్డి, అన్నం రాజ్ సురేష్, ముక్క శ్రీనివాస్ యాదవ్, సత్యం సాగర్, శ్రీనివాస్ మేత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మేఘన్న అభయహస్తం




గోపాల్ పేట: మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీ చెందిన ద్యారాపోగు (వనపర్తి) నాగన్న (74) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. ఇట్టి విషయం తెలుసుకున్న గోపాల్ పేట్ స్థానిక కాంగ్రెస్ నాయకులు టౌన్ అధ్యక్షులు శివన్న, ఉమ్మడి గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందా సత్యశీలా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఆయన వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే మానవత దృక్పథంతో స్పందించి మృతుని కుటుంబానికి ?5000 రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఇట్టి ఆర్థిక సాయం టౌన్ అధ్యక్షులు శివన్న చేతుల మీదుగా మృతుడి భర్య నాగమ్మ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న, కేతేపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మేస్త్రి బాలయ్య, కొంకలి కృష్ణయ్య,తెలుగు బాలయ్య, బైండ్ల భాస్కర్, కర్రోళ్ల శ్రీ రాములు కొంకలి వెంకటేష్, శ్రీశైలం, కొంకలి రవి, కవేల రాములు, కర్రోళ్ల కురుమయ్య, సామెల్, రవి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గుల్మొహర్ పార్క్ కాలనీ వద్ద అగ్నిప్రమాదం...

భారీగాఆస్థినష్టం

శేరిలింగంపల్లి ప్రతినిధి,డిసెంబర్ 2 (ప్రజాగొంతుక) :



చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి గుల్మొహర్ పార్క్ సిగ్నల్ వద్ద గల సోఫా తయారీ షాపులో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. గుల్మొహర్ పార్క్ సిగ్నల్ వద్ద మహావీర్ సోఫా వర్క్స్, మస్కిటో డోర్స్ షాప్ చాలా కాలంగా నిర్వహిస్తున్నారు. ఈ షాపులో అర్ధరాత్రి వేళ ఒక్కసారిగా మంటలు చెలరేగి షాప్ పూర్తిగా దగ్ధం అయింది. షాపులోని సోఫాలు, ఇతర సామాగ్రి పూర్తిగా అగ్నకి ఆహుతి అయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. సమీపంలోని ఇళ్లకు, షాపులకు మంటలు అంటుకోకుండా అడ్డుకున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు షాప్ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాద ఘటనకు షార్ట్ సర్క్యూట్ కారణం అయి ఉండవచ్చని అగ్నిమాపక సిబ్బంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై విద్యార్థులకు భద్రాచలం అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి అధ్యక్షత వహించగా భద్రాచలం అగ్నిమాపక అధికారి గుర్రపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనిఅగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి, అగ్ని ప్రమాదాలు జరగడానికి గల కారణాలు,అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా ఎదుర్కోవాలి, వాటి నుండి ఎలా రక్షించుకోవాలి, అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్యాస్ లీక్ అవ్వడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా నివారించాలి, కరెంటు షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈ విధంగా అనేక విషయాలను డెమో ద్వారా క్షుణ్ణంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఇంట్లో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని, ఫైర్ ఆఫీసర్ తెలియజేసిన విషయాలను జాగ్రత్తగా విని వారి సూచనలను పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ మాన్ ఎల్. శివాజీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్ రావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.






# నేడు తేనెపల్లి కి ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి రాక ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపొడు..




మండలంలోని తేనె పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ గాయత్రి మహా యజ్ఞానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి వస్తున్నట్లు మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి తెలిపారు యజ్ఞం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు యజ్ఞానికి స్వాములు భక్తులు పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



మండల పరిధిలోని నరసాపురం జిల్లా పరిషత్ పాఠశాలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం సందర్శించి, పాఠశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వాలీబాల్ కోర్ట్, ఐ టి సి వారి సహకారంతో నిర్మించిన విద్యార్థులకు మంచినీటి సౌకర్యాన్ని ప్రారంభించి, పాఠశాలలో ఇంకుడు గుంత, విద్యార్థులకు అందించే భోజనం, తరగతి గదులను ఎమ్మెల్యే పరిశీలించారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ పర్యటన సందర్భంగా పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలోసంబధిత మండల అధికారులు, స్థానిక మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ఎంపిక అయిన ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని మధుప్రియ

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని మధుప్రియ ఇన్స్పైర్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపిక హనుమకొండ జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని మధుప్రియ ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయింది వరి సంచులలో లోడు చేయడానికి ఒక లిఫ్ట్ ప్యాడి బ్యాగ్స్ లోడింగ్ అనే ప్రాజెక్టు అంశాన్ని పాఠశాలలో విద్యార్థుల ముందు రైతులు ధాన్యాన్ని సులభతరంగా సంచుల్లోకి ఎలా పంపగలరు అని చెప్పే లిఫ్ట్ వర్కింగ్ మోడల్ ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హనుమకొండ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఇన్స్పైర్లో పాల్గొన్న విద్యార్థులు మధుప్రియ,రిత్విక,కార్తీక్, మనోజులకు ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన సైన్స్ ఉపాధ్యాయులు కవిత,సురేష్, లను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి అభినందించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ,కిరణ్మయి రామకృష్ణ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



గోపాల్ పేట:– మండలం లోని అనంతపురం గ్రామానికి చెందిన గనకని బక్కమ్మ (83)నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ ఉమ్మడి గోపాల్ పెట్,రేవల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందా సత్య శీలా రెడ్డి దృష్టికి తీసుకుపోగా వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మాధవరెడ్డి గోపాల్ పేట మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కుమార యాదగిరి రాములు గోవర్ధన్ రెడ్డి ఆవుల చిన్న నరసింహ తెలకంటి వినోద్ మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయాలు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారిన వైనం..

గోపాల్ పేట:- మండలం లో ఏదుట్ల గ్రామంలో అన్నదమ్ముల భూతాగాధాలలో వాస్తవాలకు విరుద్ధంగా ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకులు చెప్పిన దానికి కొమ్ము కాస్తున్నాడంవల్ల సాయి రెడ్డి అనే రైతు పలుమార్లు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగి, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో సాక్షాత్తు కలెక్టర్ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలకు ఇదే నిదర్శనం. ఒక రైతు ప్రభుత్వ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు. కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి బాలరాజు తిరుపతి యాదవ్ ఏదుట్ల వెంకటేశ్వరరావు తాడిపర్తి శంకరయ్య నక్క కృష్ణయ్య కాశీనాథ్ సత్యనారాయణ మన్నెం నాయక్ మతీన్ పాల్గొన్నారుకౌంటర్%ా.%రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే మంచి పనులు చూడలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులుసోమవారం ఏదుట్ల గ్రామ నివాసి అయిన నరెడ్ల సాయి రెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన విషయం గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడే మాటలకు పొంతన లేదు ఎందుకంటే ఈ పొలం పంచాయతీ గత పది సంవత్సరాల నుండి జరుగుతుంది గత పది సంవత్సరాలు పాలించింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న విషయాన్ని గుర్తు చేసుకొని మాట్లాడాలి ఇంకో విషయం ఏమిటంటే సాయి రెడ్డి అనే అతను కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ పంచాయతీ అన్నదమ్ముల మధ్య వ్యక్తిగతంగా నడుస్తున్నందువల్ల ఎప్పుడు కూడా పార్టీ పరంగా ఎవరు కూడా ఇన్వాల్వ్ కాలేదు ఏదో ఒక విషయాన్ని తీసుకొని కాంగ్రెస్ వాళ్ళని బదనాం చేయడానికి ముందు అన్ని విషయాలు తెలుసుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ నాయకులకు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం బిఆర్ఎస్ ఉన్నప్పుడే వారి యొక్క భూముల పట్టాలు జరిగాయి అప్పటినుండే ఈ భూతగాదాలు నడుస్తున్నాయి.ఈ కార్యక్రమంలో ఏదుట్ల గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు మెడికల్ రాజు ఉప్పరి విష్ణు, ఎర్రోళ్ల కోటయ్య, ఎర్రోళ్ల పెద్ద రాములు, మరియు రెవిల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, చెన్నారం బీరయ్య పాల్గొన్నారు .






## పోలీస్ అధికారులతో సీపీ సమీక్షా సమావేశం..

### పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.,







డిసెంబర్ 04 వ తేదిన పెద్దపల్లి లో ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సీపీ పేర్కొన్నారు,సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి డీసీపీ, ఏసీపీ లు, సీఐ లు ఎస్ఐ లతో బందోబస్త్ ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలు, విఐపి లు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు, సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం, ట్రాఫిక్ మార్గ దర్శకాల పై, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తింపు అనుగుణంగా ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయం, అత్యవసర పరిస్థితిలలో అంబులెన్స్, ఫైర్ సర్వీస్ గురించి, బందోబస్త్ విధులకు సంబందించిన డ్యూటీ చార్ట్ స్పష్టంగా కేటాయింపు, స్పెషల్ టీమ్ ల ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షా సమావేశంలో అధికారులతో చర్చించి సలహాలు, సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, సిసిఎస్ ఏసీపీ వెంకటస్వామి, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సీఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి

ప్రజా గొంతుక/హైదరాబాద్:



సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని మాదగోని సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాదగొని సత్యం మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,యాదగిరి ముదిరాజ్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పార్టీని భగ్నం చేసిన పోలీసులు

శేరిలింగంపల్లి ప్రతినిధి,డిసెంబర్ 2 (ప్రజాగొంతుక) : కొండాపూర్‌లో డ్రగ్స్ పార్టీని భగ్నం చేశారు సైబరాబాద్ పోలీసులు. ఓయో రూమ్‌లో ఆదివారం అర్ధరాత్రి పార్టీ జరుగు తుండగా సమాచారం అందుకున్న పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా రైడ్స్ నిర్వహించారు.డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న నలుగురిని అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో డీ కొరియోగ్రాఫర్ కన్హ మహంతితో పాటు.. ఆర్కిటెక్చర్ ప్రియాంకరెడ్డి ఉన్నారు.వీరితో పాటు గంగాధర్, షాకీ అనే మరో ఇద్దరిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చి పార్టీ చేసుకుం టుండగా పోలీసులు వీరిని అరెస్టు చేసినట్లు తెలుస్తుం ది,వారి నుంచి 4 లక్షల 80 వేల విలువైన 8 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ స్వాధీనం చేసుకున్నట్లు మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ వెల్లడించారు.

# నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలి...

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :డిసెంబర్ 4 వ తేదీన పెద్దపల్లి లో జరుగబోయే నిరుద్యోగ విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఈనెల 4వ తేదీన పెద్దపల్లిలో జరుగబోయే నిరుద్యోగ విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని 4 న జరగబోయే యువ వికాస బహిరంగ సభ ద్వారా ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా గత 10 రోజుల నుండి అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ యంత్రాంగంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రులు మరియు ఎమ్మెల్యేలందరు పాల్గొనడం జరుగుతుందని,స్వర్గీయ ఇందిరా గాంధీ పేరు పై వరంగల్ లో మహిళా సభ మరియు మహబూబ్నగర్ లో రైతు వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహిరంగ సభ మరియు 4 వ తారీఖున పెద్దపల్లిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువ వికాస బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.అలాగే గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఉద్యోగకల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతుంది. గత ప్రభుత్వం లెక్క రైతులను మోసం చెయ్యలేదు.ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగింది. ఔటర్ రింగురోడ్డు అమ్ముకొని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నామమాత్ర రుణమాఫీ చేస్తే రైతులకు అప్పులకు సరిపోలేదు రైతుల విషయంలో నల్ల చట్టాలను అమలు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే కానీ ఇప్పుడు రైతుల పై మొసలి కన్నీరు కరుస్తున్నారని దమ్ము ధైర్యం ఉంటే రుణమాఫీ విషయం లో ఏ నాయకుడైనా రండి పెద్దపల్లి జిల్లా కు మేము నిరూపిస్తం ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ తప్పుడు ఆరోపణలు మానుకోవాలి అన్నారు.ఎలాంటి కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు 24 గంటలలో రైతుల ఖాతాలో జమ చేస్తున్నాం.సన్న వడ్లకు రూ. 500 చొప్పున కూడా రైతుల ఖాతాల్లో వెంట వెంటనే ప్రభుత్వం జమ చేస్తున్నదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ విష ప్రచారం చేస్తుంది.అబద్ధాల పునాదుల మీద పుట్టిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీనే బి ఆర్ ఎస్ పార్టీ బ్రోకర్ ముచ్చట్లు బంద్ చెయ్యండి,ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దాని కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి రైతు ప్రభుత్వమేనని అన్నారు యువకులు సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు ఎమ్మెల్యే అన్నారు,ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ సభను విజయవంతం చేయండి...

### మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం ఓదెల మండలం కొలనూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి వేలాదిగా నర్సింగ్ ఆఫీసర్స్, పోలీసు కొలువులు, గ్రూప్- 4 తదితర ఉద్యోగాలు ఏడాది తిరగకముందే సుమారు 60 వేల వరకు చేపట్టారన్నారు. నిరుద్యోగులకు కొలువులు రావాలన్న, రైతులకు రుణమాఫీ కావాలన్నా, ప్రజలకు సంక్షమ ఫలాలు అందాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు. మూడు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు పంట పండించిన ప్రతి రైతుకు పంట గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వడంతో రైతన్నలు సీఎం రేవంత్ రెడ్డికి జై కొడుతున్నారన్నారు అని అన్నారు.పెద్దపెల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం అమ్మి స్తూ రైతన్నల పంటకు బాసటగా నిలుస్తున్నారు అన్నారు. ఈనె ల 4న పెద్దపల్లి లో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభలో గ్రూప్ ఫోర్త్ లో ఉద్యోగాలు సాధించిన తొమ్మిది వేల మందికి ఉద్యోగ పత్రాలు ఇవ్వడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా మన ఓదెల మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి , సామ రాజేందర్ , వేల్పుల సదాశివ్ , గుండెటి శంకరయ్య , గాజుల గోపాలకృష్ణ , చిటికెసి సమ్మయ్య, లక్ష్మయ్య శీలంబి, మల్లారెడ్డి , రాజయ్య ఉదయ,గుండేటి మల్లేష్, మాటూరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో నూతన అక్రిడిటేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని విజ్ఞప్తి



హైదరాబాద్ ప్రజా గొంతుకతెలంగాణ రాష్టంలో జర్నలిస్ట్ లకు ఇచ్చిన అక్రిడిటేషన్లు కాలపరిమితి ముగిసి రెండు సార్లు మూడు మూడు నెలలు పొడిగించి ఇచ్చిన జర్నలిస్టుల అక్రెడిటేషన్స్ స్థానంలో నూతన అక్రిడిటేషన్స్ ను వెంటనే జారీ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సచివాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు.యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణ సూచన మేరకు రాష్ట్ర కమిటీ నాయకులు కమిషనర్ ను కలిసి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి విధిగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో గత ఆరు నెలలుగా జరుగుతున్న జాప్యాన్ని కమిషనర్ దృష్టికి ఈ సందర్భంగా తీసుకొచ్చారు.నిజానికి ఆరు మాసాల క్రితమే గతంలో జారీచేసిన కార్డుల పరిమితి ముగిసిన నేపథ్యంలో నూతన కార్డులను జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ,కానీ వివిధ కారణాల రీత్యా దానిని ఇప్పటికే రెండు దఫాలుగా వాయిదా వేసి పొడిగించడం జరిగిందని వివరించారు. తద్వారా ప్రతి మూడు మాసాలకు ఒకసారి బస్సు పాస్ రెన్యువల్ చేసుకోవటం, కార్డులపై స్టిక్కర్ అంటించుకోవడం జర్నలిస్టులకు ఒక ప్రహసనంగా మారిందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ మధ్యకాలంలో 239 జీవో కు సంబంధించి, నూతన మార్గదర్శకాలను రూపొందించడానికి గాను ఒక కమిటీని వేశారు కాబట్టి ఈ కమిటీ నివేదికను సత్వరమే ఇవ్వాలని కోరారు. సంబంధిత శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో నూతన అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని, తద్వారా నూతన కార్డులను జారీచేయాలని ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం సభ్యులు కోరారు. త్వరలోనే విధి విధానాల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్డులను జారీ చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, ఉపాధ్యక్షులు రమేష్ హజారీ, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, కోశాధికారిపి.యోగనంద్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ లు ఉన్నారు.




## వరంగల్ నగర నాయి బ్రాహ్మణ ఎన్నికలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:వరంగల్ తూర్పు నగర నాయి బ్రాహ్మణ ఎన్నికలు అధ్యక్ష పదవి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మామిడాల బాలకృష్ణ దువ్వెన గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని నా యొక్క ప్రార్థన.

# ఎరుపెక్కిన మిర్యాలగూడ కమ్యూనిస్టుల భారీ ర్యాలీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా:డిసెంబర్:02

నల్లగొండ జిల్లా సి పి ఐమహాసభల సందర్భంగాఆ పార్టీకార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.సాగర్ రోడ్డులోనే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచిప్రారంభమైన ర్యాలీ ఎన్ఎస్పి క్యాంపుబహిరంగ సభ వరకు సాగింది.బహిరంగ సభలో ఆ పార్టీ సీనియర్నేతలు బివి రాఘవులు, చెరుపల్లిసీతారాములు, జూల కంటి రంగా రెడ్డి,మల్లు లక్ష్మి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డితదితరులు పాల్గొని ప్రసంగించారు.బహిరంగ సభలో డబ్బికార్ మల్లేష్,తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, వీరెపల్లి వెంకటేశ్వర్లు, రెమడాలపరశురాములు, రవి నాయక్,వీరాచారి, మల్లు గౌతమ్ రెడ్డి, పాండు,పుచ్చకాయల నర్సిరెడ్డి, బండ శ్రీశైలంతదితరులు పాల్గొన్నారు.

## నాగమణి కులదురహంకారహత్యకి పాల్పడిన

# నిందితున్ని కఠినంగా శిక్షించాలి

### కెవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: డిసెంబర్:02కులాంతర వివాహం చేసుకుందని అగ్రకుల దురహంకారంతో కానిస్టేబుల్ నాగమణిని తన సోదరుడు పరమేష్ కుల దురహంకార హత్య పాల్పడ్డాడు తక్షణమే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఈ మేరకు కేవీపీఎస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంమండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగరి నాగమణి అనే కానిస్టేబుల్ నవంబర్ 10న యాదగిరి గుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకుంది నాగమణికీ తల్లి తండ్రి లేరు. ఆ కుటుంబానికి కొంత అస్తి ఉంది తక్కువ కులం వాడిని పెళ్లి చేసుకోవడమే కాకుండా ఆస్తి లో వాటా తీసుకుంటుందని నాగమణి తమ్ముడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. తక్కువ కులం వాడిని పెళ్లిచేసుకుంటావా అంటూ డ్యూటీ కి వెళ్తున్న కానిస్టేబుల్ నాగమణి తోబుట్టువైన తన తమ్ముడు పరమేష్ కారుతో వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టి వేట కోడవలితో నరికి చంపాడు. ఈ దారుణ ఘటన అగ్రకులదురహంకారం తో జరిగింది. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సహ%శీ% లేక పోవడంతో ఇలాంటి కులదురహంకారహత్యలు బహిరంగంగా జరుగుతున్నాయని అన్నారు.గతంలో మిర్యాలగూడకు చెందిన మారుతి రావు తన బిడ్డ అమృత తక్కువ కులానికి చెందిన ప్రణయ్ ని పెళ్లి చేసుకుంటే అతికిరాతకంగా చంపాడు, అదే రూపంలో ఈరోజు నాగమణి తమ్ముడు పరమేష్ కూడా కులదురహంకార హత్యకు పాల్పడ్డాడు కేవీపీఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ హత్యకు ప్రోత్సహించిన వారిని హత్య చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేవిపిఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దళితుడి వివాహం చేసుకున్నందుకు హత్య చేసిన పరమేష్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యానేరం కింద కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు నాగమణి భర్త శ్రీకాంత్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ శ్రీకాంత్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఖాళీగా ఉన్న తొమ్మిది వైద్య పోస్టుల భర్తీకి

## వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ ...

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :డిసెంబర్ 10న ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న తొమ్మిది వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 6 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ , 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టుల నో కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు డిసెంబర్ 10న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, గైనకాలజిస్ట్ , రేడియాలజిస్ట్ జనరల్ మెడిసిన్, మత్తు వైద్య నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వ బడుతుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 949485396 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డిసెంబర్ 3న సదరం స్లాట్ బుకింగ్...

### డి.ఆర్.డి.ఓ. ఆర్.రవీందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం డిసెంబర్ 3న మంగళవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, సదరం క్యాంప్ మొదటి గురువారం డిసెంబర్ 5న, మూడవ గురువారం డిసెంబర్ 19న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో , రెండవ గురువారం డిసెంబర్ 12న, చివరి శుక్రవారం డిసెంబర్ 27న గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు డిసెంబర్ 5న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు డిసెంబర్ 19న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు డిసెంబర్ 12న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు డిసెంబర్ 27న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దివ్యాంగులు డిసెంబర్ 3న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని అన్నారు . కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు ఇంతకు మునుపే మీసేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసినట్లయితే మీరు ఇచ్చిన మొబైల్ నెంబర్ కు డిపార్ట్మెంట్ ద్వారా క్యాంప్ యొక్క వివరాలు మెసేజ్ (ఎస్.ఎం.ఎస్.) ద్వారా వస్తాయని, అట్టి మొబైల్ ఫోను తప్పనిసరిగా క్యాంపుకు తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. ఆర్. రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ సరఫరా పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం వద్ద విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం పెద్ద రంగంపల్లి సబ్ స్టేషన్ సమీపంలో వద్ద జరుగుతున్న ఏర్పాట్లను టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ ఎం.డి వరుణ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లక్ష మంది ప్రజలతో భారీ బహిరంగ సభ డిసెంబర్ 4 సాయంత్రం పెద్దపెల్లి జిల్లాలో జరుగనున్నందని, ఈ కార్యక్రమానికి ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు హాజరవుతారని, ఇక్కడ అవసరమైన విద్యుత్ సంబంధిత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.పార్కింగ్ వద్ద అవసరమైన లైటింగ్ ఉండేలా చూడాలని, కార్యక్రమ నిర్వహణకు వీలుగా అవసరమైన లోడ్, డిమాండ్ తట్టుకునేలా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. లైటింగ్ కు వైరింగ్ పనులు సజావుగా పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. సభాస్థలి వద్ద అదనపు ట్రాన్స్ ఫార్మర్లను సిద్ధం చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయం కల్గకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ముఖ్యమంత్రి పాల్గొనే సాయంత్రం జరుగుతున్న నేపథ్యంలో వెలుతురుకు ఎటువంటి సమస్య లేకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని అన్నారు. స్టేజ్ పై బ్యాక్ గ్రౌండ్ లో ఎల్.ఈ.డి స్క్రీన్ , ఆడియో సిస్టం లకు విద్యుత్ కనెక్షన్ పక్కాగా అందించాలని అన్నారు.ముఖ్యమంత్రి పాల్గొనే సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సభలో రుణమాఫీ జరిగిన రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభాస్థలి వద్ద పార్కింగ్ సదుపాయాలను కలెక్టర్ పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో గంగయ్య , కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రి వైద్య విభాగానికి ప్రత్యేక అభినందనలు...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జిల్లా ఆస్పత్రిలో గణనీయంగా పెరిగిన సేవలు

### నవంబర్ నెలలో 25 ఈ.ఎన్.టి., 55 ఆర్థో,22 జనరల్, 18 కంటి శస్త్ర చికిత్స సర్జరీలు,నవంబర్ నెలలో మాతా శిశు ఆసుపత్రిలో 210 ప్రసవాలు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయని, దీనికి కృషి చేసిన వైద్య విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ నెలలో జిల్లా ఆసుపత్రిలో మొత్తం 10 వేల 539 ఔట్ పేషెంట్ లు, 1289 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని కలెక్టర్ తెలిపారు. మన జిల్లా ఆసుపత్రిలో నవంబర్ నెలలో కంటి చరిత్ర చికిత్సలు నవంబర్ 22న ప్రారంభించామని, ఇప్పటి వరకు 18 మందికి కంటి శత్రువు చికిత్స సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో మొత్తం 5 వేల 88 మంది ఔట్ పేషెంట్లు, 667 మందు ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని, నవంబర్ నెలలో మొత్తం 210 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగం, కంటి శాస్త్ర చికిత్స విభాగం, గైనకాలజిస్టులు, జనరల్ సర్జన్, ఈ.ఎన్.టి , డెంటల్ విభాగంలో నిపుణులైన డాక్టర్లు, అత్యాధునికమైన పరికరాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయని వీటిని అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.